# నూతన ఎరువుల సరఫరాపై రైతులకు అవగాహన సదస్సు



**కాజులూరు, పెన్ పవర్,జూన్ 12:** తణుకువాడ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నూతన ఎరువుల సరఫరాపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.


ఈ కార్యక్రమంలో తణుకువాడ, శలపాక గ్రామాల రైతులకు నూతన ఎరువుల వినియోగం, సరఫరా విధానం, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు పంటల దిగుబడి పెంపులో ఎరువుల ప్రాధాన్యతపై వివరించారు.సదస్సులో కాజులూరు వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ఎరువులను మాత్రమే వినియోగించి, వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ. కుమారి, సొసైటీ చైర్మన్ పితాని సతీష్ కుమార్, సొసైటీ సిబ్బంది పాల్గొని రైతులకు అవసరమైన సూచనలు అందించారు. తణుకువాడ, శలపాక గ్రామాలకు చెందిన పలువురు రైతులు హాజరై ఎరువుల వినియోగంపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.




# నేటినుంచే యాప్ ద్వారా ఎరువుల బుకింగ్....



**శంఖవరం పెన్ పవర్ జూన్ 12:-** రైతులు తమకు కావాల్సిన ఎరువులను జాతీయ ఎరువుల విక్రయ ఫ్రేశీవర్క్ యాప్ ద్వారా ఈ రోజు నుంచి బుక్ చేసుకోవచ్చని వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు.రైతులు తమకు ఉన్న పంట మరియు విస్తీర్ణం బట్టి వివిధ రకాల ఎరువులను వివిధ ఎరువుల షాపులలో అందుబాటులో ఉన్న ఎరువులను బట్టి షాపును ఎంపిక చేసుకుని బుక్ చేసుకోవచ్చని వివరించారు.ఎరువులను బుక్ చేసిన తరువాత వచ్చిన క్యూ ఆర్ కోడ్ లేదా టోకెన్ నంబర్ మరియు ఆధార్ లింక్ అయిన మొబైల్ తో మరుసటి రెండు రోజుల్లో ఎరువులు బుక్ చేసిన షాపుకు వెళ్లి వివరాలు సరిపోలిన అనంతరం నగదు చెల్లించి బుక్ చేసిన ఎరువులు పొందవచ్చని తెలిపారు.కౌలు రైతులు కూడా భూయజమాని ధృవీకరణ అనంతరం ఎరువులను తమ పేరుతో బుక్ చేసుకోవచ్చని వివరించారు. తాము చేసిన బుకింగ్ ను రద్దు చేసుకునే అవకాశం కూడా ఉన్నదని ,రెండు రోజుల్లో ఎరువులను తీసుకోని యెడల ఆటోమేటిక్ గా బుకింగ్ రద్దు అవుతుందని, నాలుగో రోజు మరలా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.రైతులు ఈ విధానంలో తమ సందేహాలకు తమ పరిధిలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.




వివరాలు 4లో..

# స్వయం సహాయక సంఘాల బలోపేతానికి చర్యలు





మొండి బకాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్ జూన్ 12:** జిల్లాలో మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) బలోపేతమే లక్ష్యంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో డీఆర్డీఏ, మెప్మా జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశానికి అన్ని మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.మహిళల ఆర్థిక పురోభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఎస్‌హెచ్‌జీ బుక్ కీపింగ్‌కు సంబంధించి ఈ నెల లక్ష్యాలను వచ్చే బుధవారం నాటికి వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి నెల 10వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తయ్యేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న “వన్ ఫ్యామిలీ – వన్ ఎంటర్‌ప్రెన్యూర్” కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పథకం కింద ప్రతి వీఓఏ ప్రస్తుత నెలలో కనీసం రెండు యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నెలకు నాలుగు యూనిట్ల చొప్పున, అక్టోబర్ నాటికి మిగిలిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామీణ మహిళల్లో పారిశ్రామిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎస్ఐఎఫ్టీ, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖలతో సమన్వయం చేసుకుని ప్రతి మండలంలో 200 కొత్త యూనిట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. స్త్రీనిధి, ఉన్నతి రుణాల వసూళ్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మొండి బకాయిల చెల్లింపునకు లబ్ధిదారులకు వారం రోజుల గడువు ఇవ్వాలని, అనంతరం స్పందించని వారిపై పోలీసు కేసులు నమోదు చేయడంతో పాటు రెవెన్యూ రికవరీ చట్టం కింద ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే తుని రూరల్, కాకినాడ రూరల్ మండలాల్లో గృహ నిర్మాణ పథకాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు,సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జి. శ్రీనివాసు,మెప్మా పీడీ టి.కనకరాజు, వివిధ విభాగాల డీపీఎంలు,అధికారులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధమైన ప్రజలు





## వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 12:** రాబోయే కాలంలో ప్రస్తుతం అబద్ధాలతో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. శుక్రవారం జగ్గంపేటలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు జగ్గంపేట బాలాజీ నగర్ లో ఉన్న పార్టీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వరకు శాంతియుత పాదయాత్ర నిర్వహించారు. అనంతరం నరసింహం మాట్లాడుతూ నేటికి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిందని వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి శూన్యమని ఆయన దుయ్యబట్టారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు అమ్మవారి పూనకాలు వచ్చినట్టు ఊగి మాయ మాటలు చెప్పారని అధికారంలోకి వచ్చాక మౌనం పాటించడం సరికాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మద్యాన్ని అరికడదామని ఇచ్చిన మాట నేడు మద్యం ఏరులై పారుతుందన్నారు. అదే విధంగా తప్పి పోయిన మహిళలను తక్షణమే వెతికి తీసుకొచ్చే చట్టం తీసుకొస్తామన్నారని అది కూడా ఎక్కడా కానరావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెక్కంటి శివప్రసాద్, తోట శ్రీ రాంజి, ఒమ్మి రఘురాం, గుల్ల ఏడుకొండలు, రావుల గణేష్ రాజా, మద్దిపట్ల రామకృష్ణ చౌదరి, పెనగాటి రాజేష్, పాటి రాంబాబు, పెద్దాడ రాజబాబు, రామకుర్తి జగ్గాలు, గుర్రం మహాలక్ష్మి, వరుపుల సూరిబాబు, రామకుర్తి మూర్తి, కాపవరపు ప్రసాద్, భూమడ గణపతి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంఖవరం మండలం, శృంగధార గ్రామ శివారున దాడి చేసి ముగ్గురు ముద్దాయిలను సుమారు 51 లక్షల విలువ చేసే 102 కేజీల గంజాయిని తీసుకున్న అన్నవరం పోలీసులు...






**శంఖవరం పెన్ పవర్ జూన్ 12:–** కాకినాడ జిల్లా ఎస్పీ జి బింధు మాధవ్, ఐపీఎస్ ఇచ్చిన నిర్దిష్ట ఆదేశాలకు అనుగుణంగా పెద్దాపురం డి.ఎస్.పి ఏ బి జి తిలక్ పర్యవేక్షణలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆధ్వర్యంలో అన్నవరం అడిషనల్ ఎస్సై ల్.ప్రసాద్ మరియు వారి సిబ్బందితో కలిసి ఒరిస్సా నుండి హైదరాబాద్ కు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని వచ్చిన సమాచారం మేరకు 12 వ తేదీన మధ్యాహ్నం 02 గంటల సమయంలో శంఖవరం మండలం, శృంగధార గ్రామ శివారున దాడి చేసి ముగ్గురు ముద్దాయిలను సుమారు 51 లక్షల విలువ చేసే 102 కేజీల గంజాయిని ఝా39=ఔ4232 ఒక కారుతో పట్టుకోవడం జరిగింది.

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఈకేసులో అరెస్ట్ కాబడిన ఝా–2 ముద్దాయి ఝా1 ముద్దాయిని గంజాయి సరుకు ఏర్పాటు చేయమని చెప్పగా, ఝా1 ముద్దాయి ఒరిస్సా రాష్ట్రం లోని జనతాబై గ్రామ పరిసర ప్రాంతాలకు వెళ్లి, అక్కడ గుర్తు తెలియని రైతుల వద్ద గంజాయి ని కొని, అక్కడ నుండి కొండ ప్రాంతాల గుండా కాలి నడకన కొంగ పాకల గ్రామ శివారుకు తీసుకువచ్చి, అక్కడ నుండి పెదమల్లాపురం అటవీ ప్రాంతం వరకు తీసుకువచ్చి, గంజాయిని అక్కడ డంప్ చేసి, ఝా1 తమ్ముడు అయిన ఝా3 విశాఖపట్నం నుండి కారు అద్దెకు తీసుకుని, అన్నవరం వచ్చి, అక్కడ ఝా1 మరియు ఝా2 లను కలిసి, ఈ రోజు పెదమల్లాపురం నుండి మాచర్ల కు గంజాయిని కారులో అక్రమ రవాణా చేస్తుండగా 12 వ తేదీన మధ్యాహ్నం 02.00 గంటల సమయంలో శంఖవరం మండలం, శృంగధార గ్రామ శివారున అన్నవరం అడిషనల్ ఎస్సై ల్.ప్రసాద్ మధ్యవర్తుల సమక్షంలో ముద్దాయిల అధీనంలో ఉన్న కారు, కారులో గల 102 కేజీ ల గంజాయిని సీజ్ చేసి ముద్దాయిలను అరెస్ట్ చేయడమైనది. ముద్దాయిల వివరాలు తెడ్ల ప్రసాద్, తండ్రి పేరు నడపయ్య, వయసు 33సం, కులం కొండ కమ్మరి, కొంగపాకలు గ్రామం, దారకొండ పంచాయతి, జి కె వీధి మండలం, ఎ స్ ఆర్ జిల్లా, ( గతంలో ఇతని పై నర్సీపట్నం, మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ లలో గంజాయి కేసులు కలవు. మారేడుమిల్లి గంజాయి కేసులో మూడు సంవత్సరముల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలు నందు రేమాండ్ ఖైదుగా ఉన్నాడు)

బొల్లేపల్లి నరసింహరాజు ఏ రాజు, తండ్రి పేరు మాధవరాజు, వయసు 32సం, కులం భట్రాజులు, మాచర్ల గ్రామం ఁ మండలం, పల్నాడు జిల్లా, తెడ్ల చందు బాబు, తండ్రి పేరు నడపయ్య, వయసు 31 సం, కులం కొండ కమ్మరి, కొంగపాకలు గ్రామం, దారకొండ పంచాయతి, జి కె వీధి మండలం, ఎ స్ ఆర్ జిల్లా, ప్రస్తుతం బాలాజీ నగర్, కంచర్లపాలెం, విశాఖపట్నం సిటీస్వాధీనం చేసుకున్నారు.



# అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**కోనసీమ బ్యూరో (అంతర్వేది) పెన్ పవర్,జూన్ 12**డాక్టర్.బిఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్‌కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి, వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్న కలెక్టర్‌కు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎం.కే.టి.ఎన్.వి. ప్రసాద్ స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సహకరించాలి



**ఆలమూరు,పెన్ పవర్,జూన్ 12;**కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో జీవివి సత్యనారాయణ కోరారు. బూత్ వారీగా ఏజెంట్లుగా నియమించిన సభ్యులు, బూత్ లెవల్ అధికారులు స్పెషల్ ఇంటెన్సివ్ రీవిజన్(సర్) ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. మండల కేంద్రమైన ఆలమూరులో శుక్రవారం తాసిల్దార్ కందుల కుశరాజు ఆధ్వర్యంలో శ్రీ వినాయక కన్వర్షన్ హాల్లో పలు రాజకీయ పార్టీల నాయకులతో సర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బూత్ స్థాయి ఏజెంట్లు రాజకీయ పార్టీలకు అధికారిక ప్రతినిధులుగా వ్యవహరిస్తారని,సర్ కార్యక్రమాల పారదర్శకతను పర్యవేక్షిస్తారన్నారు.బూత్ స్థాయి ఏజెంట్లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను లెక్కించే సమయంలో ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ అధికారులకు సహకరించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా మృతులు, నకిలీ, అక్రమంగా చేరిన పేర్లను తొలగిస్తామని తెలిపారు. ఒక్క నిజమైన ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగించకుండా కఠిన ధ్రువీకరణ చేపడతామని చెప్పారు.అలాగే 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత విభజిత రాష్ట్రంలో తొలిసారిగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జరుగుతోందని, ఈ ఏడాది జూలై 1ని సర్ కు క్వాలిఫయింగ్ తేదీగా ఎన్నికల కమిషన్ నిర్ణయించిందన్నారు. 2002 ఓటర్ల జాబితాలో లేకుండా ప్రస్తుత జాబితాలో ఉన్నవారు ఎన్యుమరేషన్ ఫాంతో పాటు ఎన్నికల సంఘం ప్రకటించిన 12 ధ్రువీకరణ పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని జత చేసి ఇవ్వాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పునఃప్రారంభానికి ముందే విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

- ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలి -- స్కూల్ చైర్మన్ సుబ్బాయమ్మ



**కొత్తపేట, పెన్ పవర్, జూన్ 12:**కొత్తపేట మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, వేదిరేశ్వరం నందు శుక్రవారం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ కిడ్స్ పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందు భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుబ్బాయమ్మ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. పాఠశాలలు పునఃప్రారంభం కాకముందే విద్యార్థుల చేతికి పాఠ్యపుస్తకాలు అందించడం ప్రభుత్వ విద్యా సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు.అదేవిధంగా 'తల్లికి వందనం' పథకంలో అర్హులైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే వివరాలను సచివాలయాలకు పంపించి లోపాలను సరిచేసే చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని డొక్కా సీతమ్మ పేరుతో మెరుగైన మెనూతో అమలు చేయడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, విద్యా కార్యక్రమాలు అమలు చేస్తోందని, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎం. మురళీకృష్ణ, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సర్వారాయుడు, పీఈటీ ప్రసాద్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యా సంవత్సరానికి శుభారంభం పలికారు.



**పెన్ పవర్,జూన్ 12**ఈరోజు బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కోర్టు పరిసరాల లో లీగల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలను పనిలోకి పంపించడం నేరం మరియు పనిలో పెట్టుకున్న వాళ్లకి కూడా పనిష్మెంట్ ఉంటుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎల్ గోపీనాథ్ గారు బార్ అసోసియేషన్ సెక్రటరీ బి మధు బాబు గారు పానెల్ అడ్వకేట్స్ కే శ్రీనివాస్ ఆడారి సుగుణ పిల్లి బలరాముడు ఆకాశపు నాగమల్లేశ్వరరావు మొదలగువారు పలు చట్టాల గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బార అసోసియేషన్ న్యాయవాదులు కక్షిదారులు పాల్గొన్నారు

# ఆలయాలలో పుష్కర పనులకు అంచనాలు

**ఆలమూరు, జొన్నాడ ఆలయాలను సందర్శించిన అధికారులు**



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 12;**వచ్చే ఏడాది జరుగునున్న గోదావరి పుష్కరాల్లో భాగంగా ఆలయాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంలో భాగంగా పుష్కర పనులు గుర్తింపుకు ఆలమూరు మండలంలో దేవాదాయ శాఖ అధికారులు శుక్రవారం విచ్చేశారు. దేవదాయ శాఖ అధికారి డి. సూర్య పణేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆలమూరు జనార్ధన స్వామి విక్రమ భట్టిశ్వర స్వామి చండీ భైరవ స్వామి ఆలయాలలో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ట్రస్ట్ బోర్డు చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తో పాటు పలువురు నాయకులు అధికారులతో సంప్రదించారు. అలాగే జొన్నాడ జనార్ధన స్వామి శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయాలలో పుష్కర పనులు గుర్తింపులో భాగంగా పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. ఈ ఆలయాల్లో వచ్చే ఏడాది చేపట్టాల్సిన పనులు పై పూర్తి వివరాలు సేకరించడం జరిగిందని ఈ పనుల పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు సూర్య పణేంద్ర కుమార్ తెలిపారు.

# రక్తదాన శిబిరాల నిర్వహణలో విశిష్ట సేవలు

- ఆదిత్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడుకు జిల్లా కలెక్టర్ సత్కారం



**కాకినాడ, పెన్ పవర్ జూన్ 12:** సమాజ సేవలో భాగంగా అనేక రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, ప్రజల్లో రక్తదానం పట్ల అవగాహన కల్పించడంలో విశేష కృషి చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడును జిల్లా కలెక్టర్ ఎన్. హరేంధ్ర ప్రసాద్ ఘనంగా సత్కరించారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆధ్వర్యంలో కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సత్కారం జరిగింది. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్ మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం" అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడటంలో రక్తదాతల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. యువతలో సేవాభావాన్ని పెంపొందిస్తూ తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న డా. నాయుడు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ, ఆదిత్య విద్యాసంస్థలు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను కూడా సమానంగా ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. కళాశాలల ఎన్ఎస్ఎస్ విభాగాల ద్వారా భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించి సమాజ సేవలో ముందుంటామని పేర్కొన్నారు.సత్కారం అందుకున్న డా. నాయుడును ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కాకినాడ జిల్లా శాఖ వైస్ చైర్మన్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, వైఆర్‌సీ నోడల్ ఆఫీసర్ టి. తేజేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. లక్ష్మీనారాయణ నగర్‌లో జరిగిన ఈ కార్యక్రమం రక్తదానం పట్ల యువతలో అవగాహన పెంపొందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందించింది.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 12:** ది.13.06.2026 శని వారం నాడు 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ కొండయ్యచెరువు పరిదిలో ఉన్న కడకట్ల ఫీడర్ , కొండాయి చెరువు ఫీడర్ లకు మరియు హౌసింగ్ బోర్డ్ సబ్ స్టేషన్ పరిదిలో ఉన్న 11 కెవి సి ఫీడర్ కు సంబంధించి కడకట్ల ఏరియా, ఎహెపి ఏరియా, దొమ్మర కాలనీ, పరంజ్యోతి స్కూల్ ఏరియా, కడగట్ల తోట, రెల్లి కాలనీ, కడకట్ల రోడ్డు, మట్టి చెట్టు రోడ్డు ఏరియా, యాంగ్రీ బర్డ్స్ ఏరియా, కొండయ్య చెరువు ఏరియా, ఎస్వీర్ ఏరియా, నల్లజర్ల రోడ్ విజయ హాస్పిటల్ ఏరియా , చైతన్య స్కూల్ ఏరియా లకు కొత్త లైన్ ల ఎరెక్షన్ నిమిత్తం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.

పట్టణ వినియోగదారులు సహకరించాల్సిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

